# దేవాలయాన్ని హేరోదు విస్తరించి పునర్నిర్మించడం

క్రీ.పూ.37లో రోమన్లు ఒక స్థానిక నాయకుణ్ణి యూదాపై అధిపతిగా నియమించారు. యితనే హేరోదు. దేవాలయాన్ని విస్తరించి పునర్నిర్మించడానికి హేరోదుకు క్రీ.పూ.20లో అనుమతి లభించింది. నిర్మాణం ఏడాదిన్నర కాలంలో పూర్తి అయినప్పటికీ యింకా మిగిలిన యితర పనుల సుమారు నలభై నుంచి ఏభై సంవత్సరాలపాటు జరుగుతూనే వున్నాయి. అంటే, యేసు కాలంలో కూడ ఈ పనులు కొనసాగాయని అర్థ: (యోహాను 2:20). హేరోదు విస్తరించిన ఈ దేవాలయాన్ని హేరోదు దేవాలయం అనడం కద్దు. దాదాపు ఒక మైలు విస్తీర్ణం వున్న పలుచదరపు పునాది మీద ఈ దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయ నిర్మాణంలో ఉపయోగించిన రాళ్ళలో కొన్ని సుమారు నలభై అడుగుల పొడవు ఆరు అడుగుల ఎత్తు కలిగి వున్నాయి. నేటికీ ఈ రాళ్ళలో కొన్ని యెరూషలేంలో దేవాలయం వున్న చోట వున్నాయి. ఈ దేవాలయ శిధిలాలను నేటికి పడమర ప్రాకారం వద్ద చూడవచ్చు. యిక్కడ యూదులు యిప్పటికీ విలపిస్తుంటారు. కూడ. ఈ దేవాలయం చుట్టూ పెద్ద ప్రాకారం ఆ ప్రాకారంలో అనేక ద్వారాలు వుండేవి. వెలుపలి ఆవరణలో యూదేతరులు ఆవరణ వుండేది. దేవాలయ సందర్శనార్థం వచ్చినవారు ఎవరైనా సరే ఈ ఆవరణ వరకు రావచ్చు. ఈ ఆవరణలో యాత్రికుల సౌకర్యార్థం బలుల కొరకు పక్షులను జంతువులను అమ్మేవారు. యితర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు దేవాలయపు పన్ను కట్టేలా యిక్కడ అంగళ్ళలో తమ రూకలను మార్చుకొనేవారు. మొదటి దేవాలయంలో వున్న నిర్మాణాలన్నీ యథాతథంగా ఈ దేవాలయంల కూడ వున్నాయి. అయితే, ఈ దేవాలయంలో స్రీల కొరకు ఒక ఆవరణ ప్రత్యేకంగా వుంది.

దేవాలయం చుట్టూ వున్న ప్రాకారం వెలుపల వాయువ్య మూలలో వున్న అంటోనియా కోటలో ఎప్పుడూ రోమన్ సైనికులు పహరా వుండేవారు. దేవాలయంలో జరిగేదంతా వీరికి కళ్ళకు కట్టినట్లు కనిపించేది. యెరూషలేంలో శాంతిభద్రతల నిర్వహణ కొరకు కేటాయించిన రోమన్ సైనికులకు ఈ కోట విడిది కూడా (అ.కా.21:34-37). రోమన్ అధికారి నివాసం కైసరయలో వుండేది. అయితే, అధికారి యెరూషలేంలో వున్నప్పుడు ఈ కోటలోనే బస చేసేవాడు.

రాజకీయ విషయాల కొస్తే యెరూషలేం యూదా ప్రాంతాలపై రోమన్ అధికారం కొనసాగింది. అయితే, స్థానిక విషయాల్లో యూదులకు మరీ ముఖ్యంగా యూదుల మతానికి దేవాలయానికి సాంప్రదాయాలకు సంబంధించిన విషయాల్లో నిర్ణయాధికారాన్ని యిచ్చారు రోమ

న్లు, యూదుల్లో ఈ నిర్ణయాధికారం వున్న సభను మహాసభ అని పిలిచేవారు. ప్రధానయాజకుడు యితర పెద్దలు యూదు ప్రముఖులు ఈ సభలో సభ్యులు ఉదా: యూదేతరులెవరూ దేవాలయం లోపలికి ప్రవేశించకూడదు. ఎవరైనా ఈ కట్టడ నుల్లంఘించినట్లయితే, రోమన్లు వారికి మరణశిక్ష విధించాలని ఈ సభవారు కోరేవారు.

యేసు కాలంలో కూడ యూదుల మత విషయాల్లో దేవాలయం ప్రముఖ పాత్ర వహించింది. యూదుల్లోని మగవారు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి ముమ్మారు యెరూషలేంకు ప్రయాణం చేసేవారు. దేవాలయంలోని ఆచారవ్యవహారాలు యూదులకు ముఖ్యమైనవి. యూదుల్లో పరివయ్యులకు యూదుల లేఖనాల అధ్యయనం ముఖ్యం. యూదుల తమ విశ్వాసాన్ని బహిర్గతం చేసే మార్గాలు అనేకం వున్నాయనే అర్థాన్ని వీరి భావన స్ఫురింపజేస్తుంది. యిలా జరగక పోయినట్లయితే. క్రీ.శ.70లో దేవాలయ నాశనం యూదుల విశ్వాసానికి ముగింపు పలికి వుండేది.

క్రీ.శ.64-70 మధ్యకాలంలో జరిగిన యూదుల తిరుగుబాటును అణచి వేయడానికి హేరోదు కట్టించిన దేవాలయాన్ని రోమన్లు నాశనం చేసినప్పుడు యేసు దేవాలయం గురించి చెప్పిన మాటలు నెరవేరాయి (మార్కు 13:1,2). క్రీ.శ.131లో మరోసారి తలెత్తిన తిరుగుబాటును రోమన్ అధికారి హద్రియన్ (క్రీ.శ.117-138) అణచివేశాడు. యిదే స్థలంలో క్రీ.శ.132లో రోమన్ దేవత ద్యుపతి గౌరవార్థం హద్రియన్ ఒక గుడిని కట్టించాడు. క్రీస్తు శకం యేడవ శతాబ్ధంల యిదే స్థలంలో ముస్లిములు మసీదును నిర్మించారు. ఈ మసీదు ఉన్న స్థలాన్ని డోమ్ ఆఫ్ ది రాక్ అంటారు. ఈ రెండూ నేటికి యిలాగే వున్నాయి.